

# క్రియ - పిల్లల పండుగ

flying together

## జిల్లా స్థాయి అంతర పాఠశాలల సాంస్కృతిక పోటీలు

www.kriyaonline.org

వేదిక: పి. ఆర్. ప్రభుత్వ కళాశాల, కాకినాడ

తేదీలు: 9, 10 మార్చి 2013 (శనివారం, ఆదివారం)

## విభాగముల వారీ పోటీల జాబితా

| | |
|---|---|
| సబ్ జూనియర్స్ (1 నుండి 5 వ తరగతి వరకు) | కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యం (వ్యక్తిగత, గ్రూపు), లఘు నాటికలు, ప్రాజెక్టు పని, సైన్సు ప్రయోగాలు, కథ చెప్పడం, విచిత్ర వేషధారణ (ఫాన్సీ డ్రెస్), పద్యధారణ, చిత్రలేఖనం. |
| జూనియర్స్ (6, 7 తరగతులు) | కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యం (వ్యక్తిగత, గ్రూపు), లఘు నాటికలు, ప్రాజెక్టు పని, సైన్సు ప్రయోగాలు, పద్యధారణ, చిత్రలేఖనం, ఏకపాత్రాభినయం, పాటలు పాడుట (వ్యక్తిగత, గ్రూపు), వక్తృత్వం, వ్యాస రచన, మ్యాప్‌లో ప్రదేశాలు గుర్తించుట, కథా రచన. |
| సీనియర్స్ (8 నుండి 10 వ తరగతి వరకు) | కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యం (వ్యక్తిగత, గ్రూపు), లఘు నాటికలు, ప్రాజెక్టు పని, సైన్సు ప్రయోగాలు, పద్యధారణ, క్విజ్, డిబేట్, చిత్రలేఖనం, ఏకపాత్రాభినయం, పాటలు పాడుట (వ్యక్తిగత, గ్రూపు), వక్తృత్వం, వ్యాస రచన, మ్యాప్‌లో ప్రదేశాలు గుర్తించుట, కథా రచన, కథా విశ్లేషణ, కవితా రచన. |

"క్రియ" లాభాపేక్ష లేని ఒక స్వచ్ఛంద సంస్థ. ఈ సంస్థకు ఇచ్చు విరాళములన్నిటికీ సెక్షన్ 80జి ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు వర్తిస్తుంది.

చిరునామా: క్రియ, 2-155, తిమ్మాపురం, కాకినాడ - 533005 ఫోన్: 8790099799, 9848193219, 9885353033 email: kriyaonline@gmail.com

| |
|---|
| పోటీలకు ప్రవేశ రుసుము లేదు. పోటీలలో పాల్గొనే వారికి, వారితో వచ్చే ఉపాధ్యాయులకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడమైనది. |
| పాఠశాల నుంచి పాల్గొనే పిల్లల సంఖ్యను పోటీల వారిగా మార్చి 7 నాటికి www.kriyaonline.org/register ద్వారా గాని, క్రింది చిరునామాకి పోస్టు ద్వారా గాని లేదా ఫోన్ చేసి గాని తెలియచేయాలి. పాల్గొనే వారికి తగిన ఏర్పాట్లు చేయు నిమిత్తం ఈ సమాచారం ముందుగా తెలియచేసి సహకరించమని మనవి. |
| వ్రాత పరీక్షలన్నిటికీ పెన్ను, అట్ట తెచ్చుకోవాలి. క్విజ్, డిబేట్, చిత్రలేఖనం, వ్యాసరచన, మ్యాప్‌లో ప్రదేశాలు గుర్తించుట, కథా రచన, కథా విశ్లేషణ, కవితా రచన పోటీలు నిర్దిష్ట సమయానికి ఒక్కసారి మాత్రమే జరుగుతాయి. మిగిలిన పోటీలకు ఏ వేదికకు ఆ వేదిక వద్దే ఉదయం 8.30 నుండి 11 గంటల లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. పోటీ ముగిసేలోపు ఎప్పుడైనా పాల్గొనవచ్చు. |
| కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యం (వ్యక్తిగత, గ్రూపు), విచిత్రవేషధారణ, లఘు నాటికలు, ఏకపాత్రాభినయం పోటీలలో పాల్గొనే వారికి ఫేస్ మేకప్ నిర్వాహకులచే ఏర్పాటు చేయబడుతుంది. ఇతర అలంకరణ సామగ్రి ఎవరికి వారే తెచ్చుకోవాలి. |
| ప్రతి విభాగంలోను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వబడతాయి. కొన్ని విభాగములలో ప్రోత్సాహక బహుమతులు కూడా ఇవ్వబడతాయి. పాల్గొన్న ప్రతి వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు రెండు వారముల లోపు వారి వారి పాఠశాలలకు పంపబడతాయి. |
| ప్రాథమిక పాఠశాలల పోటీలన్నీ (సబ్ జూనియర్స్ విభాగం) మొదటి రోజే పూర్తవుతాయి. ప్రతి అంశంలో పోటీ పూర్తయిన వెంటనే విజేతలకు బహుమతి ప్రదానం జరుగుతుంది. |

# పోటీల వివరములు

| సమయం | పోటీ | విభాగం | వ్యవధి | ఒక పాఠశాల నుండి అనుమతింప బడే పిల్లలు/గ్రూపులు | పాటించవలసిన నియమాలు |
|---|---|---|---|---|---|
| **9 మార్చి 2013, శనివారం** | | | | | |
| 9.00 | నృత్యం | సబ్ జూ | 5 ని | 3 | కూచిపూడి, భరత నాట్యం, జానపద నృత్యాలు. ఆర్కెస్ట్రా లేదా సి.డి. తెచ్చుకోవాలి. |
| 9.00 | నృత్యం – గ్రూపు | సబ్ జూ | 5 ని | 3 | |
| 9.00 | లఘు నాటికలు | సబ్ జూ | 10 ని | 1 | ముందుగా రికార్డు చేయబడిన సంభాషణలు అనుమతింపబడవు. |
| 9.00 | ప్రాజెక్టు పని | అందరూ | 3 ని | 2+2+2* | వారి తరగతుల సబ్జెక్టుల్లో ఒక పాఠానికి సంబంధించిన ప్రాజెక్టు వర్కు ముందుగా తయారు చేసుకుని తెచ్చి ప్రదర్శించి, వివరించాలి. |
| 9.00 | సైన్సు ప్రయోగాలు | అందరూ | 3 ని | 2+2+2 | సామగ్రి తెచ్చుకోవాలి. |
| 9.00 | కథ చెప్పడం | సబ్ జూ | 5 ని | 2 | తాతయ్యలు, అమ్మమ్మలు, తల్లిదండ్రులు చెప్పే కథలు చెప్పాలి. |
| 9.00 | విచిత్ర వేషధారణ (ఫాన్సీ డ్రెస్) | సబ్ జూ | 2 ని | 2 | సంభాషణలు లేవు. |
| 9.00 | పద్యధారణ – 5 పద్యములు | అందరూ | 3 ని | 2+2+2 | సబ్ జూ – వేమన, సుమతీ శతకముల నుండి, జూ/సీ – వృత్త పద్యముల నుండి (ఉత్పలమాల, చంపకమాల, శార్దూలం, మత్తేభం). |
| 10.30 | క్విజ్ – గ్రూప్‌కి ముగ్గురు | సీ | 30 ని | 2 | పాఠ్య, పాఠ్యేతర మరియు సమకాలీన అంశాలపై ప్రశ్నలుంటాయి. మొదటి రౌండు – వ్రాత పరీక్ష. తదుపరి రౌండ్లు మౌఖికం (Oral). |
| 10.30 | డిబేట్ – గ్రూప్‌కి ముగ్గురు | సీ | 30 ని | 2 | మొదటి రౌండు – వ్రాత పరీక్ష, ఫైనల్ రౌండ్ మౌఖికం**. |
| 11.30 | చిత్రలేఖనం | అందరూ | 1 గంట | 5+5+5 | డ్రాయింగ్ షీట్ ఇవ్వబడుతుంది. మిగిలిన డ్రాయింగ్ సామగ్రి పిల్లలే తెచ్చుకోవాలి. అంశం గంట ముందు ప్రకటించబడుతుంది. |
| 11.30 | ఏకపాత్రాభినయం | జూ/ సీ | 5 ని | 2+2 | ముందుగా రికార్డు చేయబడిన సంభాషణలు అనుమతింపబడవు. |
| **10 మార్చి 2013, ఆదివారం** | | | | | |
| 9.00 | నృత్యం | జూ/ సీ | 5 ని | 3+3 | కూచిపూడి, భరత నాట్యం, జానపద నృత్యాలు. ఆర్కెస్ట్రా లేదా సి.డి. తెచ్చుకోవాలి. |
| 9.00 | నృత్యం – గ్రూపు | జూ/ సీ | 5 ని | 3+3 | |
| 9.00 | లఘు నాటికలు | జూ/ సీ | 10 ని | 1+1 | ముందుగా రికార్డు చేయబడిన సంభాషణలు అనుమతింపబడవు. |
| 9.00 | పాటలు పాడుట | జూ/ సీ | 5 ని | 2+2 | సెమి క్లాసికల్, జానపద, దేశభక్తి పాటలు. |
| 9.00 | పాటలు పాడుట – గ్రూపు | జూ/ సీ | 5 ని | 2+2 | సెమి క్లాసికల్, జానపద, దేశభక్తి పాటలు. |
| 9.00 | వక్తృత్వం | జూ/ సీ | 3 ని | 2+2 | అంశం ఒక గంట ముందు ప్రకటించబడుతుంది. |
| 10.00 | వ్యాస రచన | జూ/ సీ | 1 గంట | 3+3 | అంశం ఒక గంట ముందు ప్రకటించబడుతుంది. |
| 11.15 | మ్యాప్‌లో ప్రదేశాలు గుర్తించుట | జూ/ సీ | 30 ని | 3+3 | భారతదేశ మ్యాప్ ఇవ్వబడుతుంది. |
| 12.30 | కథా రచన | జూ/ సీ | 1 గంట | 3+3 | అంశం ఒక గంట ముందు ప్రకటించబడుతుంది. |
| 2.00 | కథా విశ్లేషణ | సీ | 1 గంట | 5 | ఇచ్చిన తెలుగు కథ చదివి విశ్లేషణ వ్రాయాలి. |
| 3.30 | కవితా రచన | సీ | 1 గంట | 5 | పద్య కవిత్వం / వచన కవిత్వం; అంశం ఒక గంట ముందు ప్రకటించబడుతుంది. |

విభాగములు: 1 నుంచి 5 వ తరగతి వరకు – సబ్ జూనియర్స్ (సబ్ జూ); 6,7 తరగతులు – జూనియర్స్; 8 నుంచి 10 వ తరగతి వరకు – సీనియర్స్ (సీ).

* 2+2+2 అనగా ఆ పోటీలో సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ ఒక్కో విభాగం నుంచి ఒక పాఠశాల నుంచి ఇద్దరికి మాత్రమే అనుమతి.

** డిబేట్ లో టి.వి., మొబైల్ ఫోన్, సినిమా, హోమ్ వర్కులు, పరీక్షలు, ఇంగ్లీష్ మీడియం, న్యూక్లియర్ ఎనర్జీ, ఉరిశిక్ష, రసాయన ఎరువులు, పాఠశాలలో పనిష్మెంట్లు అంశాలలో ఏదో ఒకదానిపై అనుకూలంగా గాని, ప్రతికూలంగా గాని వ్రాత పరీక్ష వ్రాయాలి. ఎంపికైన గ్రూపులు అదే అంశంపై మాట్లాడాలి.

డిబేట్, క్విజ్ పోటీలు ఒకే సమయంలో జరుగుతాయి కాబట్టి ఒకే విద్యార్థి రెండిటిలోనూ పాల్గొనుట వీలుకాదు. "గ్రూపు" అని పేర్కొనబడని పోటీలన్నీ వ్యక్తిగత పోటీలుగా భావించాలి. అన్ని పోటీలలో తెలుగు, ఇంగ్లీషు రెండు మీడియంలలో పాల్గొనవచ్చు.